TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 297 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.23.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కామన్ డిమాండ్లపై 13 కార్మిక సంఘాలతో ఆర్టీసీ ఈడీల చర్చలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై గురువారం ముందడుగు పడింది. ముఖ్యమంత్రితో భేటీ తర్వాత తొలిసారిగా హైదరాబాద్ బస్‌భవన్‌లో 13 కార్మిక సంఘాల నేతలతో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల(ఈడీ)లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అన్నీ సంఘాలు అంగీకరించిన కామన్ డిమాండ్లను తొలుత చర్చించారు. ఈ సమస్యలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో ఉన్నవి కావడంతో ఇరుపక్ష?లు చర్చించాయి. కాగా మరోసారి సమావేశం కావాలని సంఘాల నేతలు, ఈడీలు ఉమ్మడి అభిప్రాయానికి వచ్చారు. దాదాపు మూడు గంటలపాటు చర్చలు చోటుచేసుకున్నాయి. ఆర్టీసీ నుంచి ఈడీలు వెంకన్న, కుచ్‌రోసాఖాన్, రాజశేఖర్, సాల్మన్, పుష్ప, ఉషాదేవి పాల్గొనగా, సంఘాల నుంచి ఈదరు వెంకన్న, బాల్‌రెడ్డి, వీరాంజేయులు, వివిఎన్ రావు, అశ్వద్ధామరెడ్డి, శంకర్, థామస్‌రెడ్డి, కమలాకర్ తదితరులు హాజరయ్యారు. మొత్తం సమ్మె కాలంలో సుమారు 32 డిమాండ్లను సర్కారు ముందు ఆర్టీసీ కార్మిక సంఘాలు ఉంచగా, పీఆర్సీ, విలీనం, మరో అంశాన్ని పరిష్కరించేందుకు సర్కారు అంగీకరించింది.




అందుకు కార్మిక సంఘాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశాయి. మిగిలిన సమస్యల విషయంలో ఇప్పటికే పలుమార్లు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలతో కార్మిక సంఘాల నాయకులు పలుమార్లు భేటీ అయ్యారు. ఆర్టీసీ పరిష్కరించాల్సి సమస్యల్లో ఐదు సమస్యల పరిష్కారానకి ఈడీల కమిటీ అంగీకరించింది.

అంగీకారం కుదిరిన సమస్యలు

బ్రెడ్ విన్నర్ స్కీంలో ఉన్న వారందరినీ రెగులర్ చేస్తారు. ఇప్పటికే రెగ్యులర్ ఐన వారి సీనియారిటీని గుర్తిస్తారు. భవిష్యత్లో రెగ్యులర్ రిక్రూట్మెంట్ జరుగుతుంది. తల్లిదండ్రులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయం పై నిర్ణయం చేయలేదు. అన్ని అలవెన్సులు 80 శాతం పెంచుతారు. అన్ని ఖాళీలు భర్తీ చేస్తారు. క్లరికల్ టెస్ట్ పాసైన వారికి వెంటనే ఆ పోస్టులు ఇస్తారు. ఆర్‌పీఎస్ 2017 ఏరియర్ల చెల్లింపుపై నిర్ణయం వాయిదా పడింది. 2013, 2017 వేతన సవరణల పీఎఫ్ ను ఈపీఎఫ్ చెల్లింపు మీద చర్చ జరిగింది. తుది నిర్ణయం చేయలేదు. మిగిలిన అన్ని అంశాలపై చర్చలు వాయిదా పడ్డాయి. తర్వాత జరిగే మరో సంయుక్త సమావేశంలో చర్చిస్తారు.

## సచివాలయం వద్ద ఉద్రిక్తత -- కవిత అరెస్ట్




హైదరాబాద్, అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో వరి ధాన్యం, జొన్నల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ 'తెలంగాణ రక్షణ సేన' (TRS) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో శుక్రవారం సెక్రటేరియట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. సచివాలయం ఎదుట ప్రధాన రహదారిపై వరి ధాన్యాన్ని పోసి కవిత తన పార్టీ శ్రేణులతో కలిసి ధర్నాకు దిగారు. దీంతో సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత, భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ .... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లోనే ధాన్యం ఎండిపోతోందన్నారు. అన్నదాతలను ప్రభుత్వం అరిగోసలు పెడుతోందని ఆరోపించారు. తెలంగాణ రైతుల బాధలు, వారి గోస ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ ప్రభుత్వానికి తెలియాలనే నేరుగా సచివాలయం వద్దకు వచ్చి నిరసన తెలుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నా.. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా కనీసం సమీక్ష నిర్వహించకపోవడం రైతుల పట్ల వారికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంతోపాటు, జొన్నలను కూడా తక్షణమే మద్దతు ధరతో పాటు బోనస్ అందించి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ వద్ద ధర్నా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు.

కవితతో పాటు నిరసనలో పాల్గొన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అరెస్ట్ చేశారు. అనంతరం వారిని ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల సమస్యలపై తమ పోరాటం ఆగదని, కొనుగోళ్లు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో రైతుల పక్షాన నిలబడతామని ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ (TRS) శ్రేణులు నినాదాలు చేశారు.

## పుష్కరాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్టు ఆ సంస్థ వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి తెలిపారు. గురువారం (మే 21వ తేదీ నుంచి) జూన్ ఒకటో తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పవిత్ర పుష్కర స్నానాలు ఆచరించేం దుకు కాళేశ్వరానికి వెళ్లే భక్తులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. వారి ప్రయాణం సుర క్షితంగా, సుఖవంతంగా సాగేలా అధునాతన బస్సులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ ప్రత్యేక రవాణా సౌకర్యాలను అందుబాటులోకి తెస్తున్నట్ట ఆయన తెలిపారు. భక్తుల రద్దీ, అవసరాలను దృష్టిలో ఉంచుకు ని రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఈ ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఎండీ స్పష్టం చేశారు. హైదరాబాద్, నర్సంపేట, తొర్రూరు, భూపాలపల్లి, మణుగూరు, కరీంనగర్, మంథని, హన్మకొండ, మహబూబాబాద్, జనగాం, పరకాల, నిజామాబాద్, గోదావరిఖని, మంచిర్యాల వంటి ముఖ్య ప్రాంతాల నుంచి నేరుగా కాళేశ్వరానికి బస్సు సర్వీసులు అందు బాటులో ఉంటాయన్నారు. ప్రయాణీకులు, భక్తుల సౌకర్యార్థం ఆయా ప్రాంతాలకు సంబంధించిన ప్రత్యేక సంప్రదింపు నంబర్లను కూడా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. హైదరాబాద్ నుంచి వెళ్లే భక్తులు సమాచారం కోసం 9959226245 నంబరును



సంప్రదించవచ్చని తెలిపారు

అలాగే నర్సంపేట (9959226293), తొర్రూరు (9959226053), భూపాలపల్లి (9959226707), మణుగూరు (9959225963), కరీంనగర్ (9959225920), మంథని (9959225923), హన్మకొండ (9959226049), మహబూబాబాద్ (9959226054), జనగామ (9959226050), పరకాల (9959226051), నిజామాబాద్ (9959226016), గోదావరిఖని (9959225922), మంచిర్యాల (9959226004) నంబర్లలో సంప్రదించి బస్సుల వేళలు, ఇతర వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులుముందస్తురిజర్వేషన్ల కొరకుటీజీఎస్‌ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ ఝఝఝ.స్త్రంతీ్ఛఎబం.అఅ ద్వారాతమ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని తెలియజేశారు. భక్తులందరూ ఈ ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులను వినియోగించుకోవడం ద్వారా సురక్షితమైన వాతావరణంలో కాళేశ్వర సరస్వతి పుష్కరాలయాత్రనువిజయవంతం చేయాలని విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నిజమైన పరాన్నజీవులెవరు?

అమృత్ తెలంగాణ: దేశ సర్వోన్నత న్యాయస్థానం... సామాన్యుడి ఆఖరి ఆశాదీపం. రాజ్యాంగ నిబంధనలకు, పౌర హక్కులకు రక్షణ కవచం. అటువంటి అత్యున్నత పీఠం నుండి వెలువడే ప్రతి మాట సమాజానికి ఒక దిక్సూచి కావాలి. కానీ, అదే న్యాయస్థానం వేదికగా సాక్షాత్తూ దేశ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నోటి నుంచి వచ్చిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ప్రజాస్వామ్యవాదుల గుండెల్లో మంటలు రేపాయి. దేశంలో నిరుద్యోగ యువత 'బొద్దింకల్లా' తయారయ్యారని, పనిపాట లేకుండా సోషల్ మీడియాలో తిరుగుతున్నారని, ఆర్టీఐ కార్యకర్తలుగా మారి 'వ్యవస్థలపై దాడి' చేస్తున్నారన్న విమర్శలు సంచలనంగా మారాయి. ఏదో వీధి మూల రాజకీయ నాయకుడో, బాధ్యతా రహితమైన శక్తులో అన్న మాటలైతే కొట్టిపారేయవచ్చు. కానీ, రాజ్యాంగ పరిరక్షకులే ఇలాంటి సామాజిక అసహనాన్ని ప్రదర్శిస్తే, ఇక సామాన్యుడి గొంతుకకు రక్షణ ఎక్కడ? ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే... వ్యవస్థ లోపాలను ప్రశ్నిస్తున్న యువత బొద్దింకలా? లేక ఆ ప్రశ్నలను తట్టుకోలేక ప్రజాస్వామ్య పునాదులను లోపల నుంచి తొలిచేస్తున్న చెదలు లాంటి అధికార యంత్రాంగమా? ఒక సీనియర్ అడ్వకేట్ హోదాకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. న్యాయస్థానాలు విమర్శలకు అతీతం కావు, అలాగని వారి వ్యాఖ్యల ప్రభావం సమాజంపై తక్కువగా ఉండదు. న్యాయమూర్తులు వాడే ప్రతి పదం రాజ్యాంగ విలువల తూకంతో, అత్యంత సంయమనంతో కూడి ఉండాలి. కానీ, ఈ ఉదంతంలో రాజ్యాంగ గంభీరత కంటే సామాజిక అసహనమే స్పష్టంగా గోచరించింది.

There are parasites in society.. (సమాజంలో పరాన్నజీవులు ఉన్నారు...)

"There are youngsters like cockroaches..." (బొద్దింకల్లాంటి యువత ఉన్నారు...)

ఈ రెండు వాక్యాలు కేవలం కోర్టు



హాల్లో సాగిన వాదోపవాదాల ఆగ్రహావేశాలు కావు. ఇవి ఒక ప్రమాదకరమైన సామాజిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. దీని ప్రకారం... ప్రశ్నించే యువకుడు ఒక 'ప్రమాదం', సమాచారాన్ని ఆశించే ఆర్టీఐ కార్యకర్త ఒక 'పీడ', సోషల్ మీడియా ద్వారా పాలకులను నిలదీసే పౌరుడు 'వ్యవస్థకు విఘాతకుడు'. కానీ వాస్తవ చిత్రం దీనికి పూర్తిగా భిన్నంగా ఉంది.ఈ దేశంలో కోట్లాది మంది యువతీ యువకులు డిగ్రీలు, పీజీలు చేతపట్టుకుని ఉద్యోగాల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు. కోచింగ్ సెంటర్ల ఇరుకు గదుల్లో జీవితాలను కరిగిస్తూ, నోటిఫికేషన్ల కోసం చాతక పక్షుల్లా ఎదురుచూ స్తున్నారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి, ప్రైవేటీకరణ కోరలు చాస్తోంది, కాంట్రాక్ట్-అవుట్‌సోర్సింగ్ విధానాలు యువత భవిష్యత్తును అస్థిరతలోకి నెడుతున్నాయి.ఇలాంటి నైరాశ్య పూరిత వాతావరణంలో, తమ ఉనికిని చాటుకోవడానికి, సమాజంలో మార్పు కోసమో, లేదా కనీస హక్కుల రక్షణ కోసమో యువత సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారు. పౌర హక్కుల ఉద్యమాల్లో భాగస్వాములవు తున్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా వ్యవస్థలోని లొసుగులను ఎత్తిచూపుతున్నారు. తమ ఆవేదనను వ్యక్తపరచడానికి లభించిన ఈ కనీస ప్రజాస్వామ్య మార్గాలను ఎంచుకోవడం నేరమెలా అవుతుంది? వారిని పనిపాట లేని 'బొద్దింకలు'గా ముద్రవేయడం ఏ రకమైన న్యాయం? సమాచార హక్కు చట్టం-2005 అనేది ఈ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి. ప్రభుత్వాల మూసిఉంచిన గదుల్లో సాగే అవినీతి భాగోతాలను బద్దలు కొట్టి, పారదర్శకతను తీసుకురావడానికి పౌరుడికి లభించిన బ్రహ్మాస్త్రం. గడిచిన రెండు దశాబ్దాలుగా ఎందరో ఆర్టీఐ కార్యకర్తలు తమ ప్రాణాలను పణంగా పెట్టి పెద్ద పెద్ద కుంభకోణాలను బయటపెట్టారు. దేశవ్యాప్తంగా వందలాది మంది ఆర్టీఐ కార్యకర్తలు బడా బాబుల చేతుల్లో దారుణంగా హత్యకు గురైన ఉదంతాలు నిత్యం పత్రికల్లో చూస్తూనే ఉన్నాం.తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అవినీతిపై పోరాడుతున్న సామాజిక కార్యకర్తలను, వ్యవస్థను ప్రశ్నిస్తున్న పౌరులను 'పరాన్నజీవులు'గా చిత్రీకరించడం అంటే... అది కేవలం ఒక వ్యక్తిగత విమర్శ కాదు. ఈ దేశ పౌర చైతన్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని అవమానించడమే. వ్యవస్థను ప్రశ్నించడం అనేది వ్యవస్థపై దాడి కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిది. ప్రజలు ప్రశ్నించడం మానేస్తే రాజ్యాంగం కేవలం ఒక కాగితపు గ్రంథంగా మిగిలిపోతుంది. పౌరులు నిలదీయకపోతే పాలనా వ్యవస్థలు నియంతృత్వాలుగా మారిపోతాయి. ఇదే సందర్భంలో దేశ రాజధాని ఢిల్లీలోని న్యాయవాదుల ఎల్‌ఎల్‌బీ డిగ్రీలపై సీబీఐ విచారణ చేయిస్తానంటూ వచ్చిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాం శంగా మారాయి. తప్పు చేసిన వారిని, నకిలీ సర్టిఫికెట్లతో చలామణీ అవుతున్న వారిని ఖచ్చితంగా శిక్షించాల్సిందే. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ, కొంతమంది చేసిన తప్పులను సాకుగా చూపిస్తూ, కోర్టులను నడిపించే మొత్తం న్యాయవాద వృత్తినే అనుమానించేలా మాట్లాడటం శ్రేయస్కరం కాదు.

## బండి భగీరథ్ కేసు.. సీఎం రేవంత్ పై కేటీఆర్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్, అమృత్ తెలంగాణ: బండి భగీరథ్ కేసులో సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్. బండి భగీరథ్ ను ఎందుకు కాపాడారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి డ్రామాలు చేశారని విరుచుకుపడ్డారు. బాలికపై కౌంటర్ కేసు పెట్టించారని ఆరోపించారు. నిందితుడికి 9 రోజుల పాటు రాచ మర్యాదలు చేశారని సీఎం రేవంత్ పై ధ్వజమెత్తారు. రేవంత్, బండి సంజయ్ మధ్య ఉన్న అనుబంధం ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రధాని బందోబస్తులో ఉంటే నేరస్తులకు సెలవులు ఇస్తారా? అంటూ డీజీపీపై ఫైర్ అయ్యారు కేటీఆర్. సెన్సిటివ్ ఇష్యూ కాబట్టే తాము మౌనంగా ఉన్నామన్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో నోరు తెరవక తప్పలేదన్నారు.

నిందితుడికి 9 రోజులు రాచమర్యాదలు చేసింది ఎవరు?

"తొమ్మిది రోజులు ఒక పోక్సో కేసు నిందితుడిని ఈ దేశంలో ఎక్కడన్నా వదిలిపెట్టారా? మీ ఇద్దరికి అంత అండర్ స్టాడింగ్ ఏంటి? మీకు అంత భయం దేనికి? ఒక నిందితుడిని నిందితుడిగా చూడాలి. అతడు ఎవరైతే ఏంది? నిందితుడిని సీఎం రేవంత్ ఎందుకు కాపాడారు? కేసు రిజిస్ట్రర్ చేయడానికి భయం. మీడియాలో రాయడానికి భయం. ఈ మేనేజ్ మెంట్ అంతా ఎవరు చేస్తున్నారు? మీరు, మీ ఫ్రెండ్ కాదా? 9 రోజులు ఒక నిందితుడిని దాచి పెడతారా? అదే సామాన్యుడు అయితే పోలీసులు ఊరుకుంటారా? వాళ్ల తల్లిదండ్రులను తీసుకొచ్చి పోలీస్ స్టేషన్ లో కూర్చోపెట్టరా? ఇక్కడ కేంద్ర మంత్రి కాబట్టి ప్రత్యేక మినహాయింపా? రేప్




చెయ్యి, మర్డర్ చెయ్యి, ఏదైనా చెయ్యి.. కేంద్ర మంత్రి కొడుకు అయితే ముట్టుకోరా? మా దోస్త్ రేవంత్ రెడ్డి ఉన్నాడు కాపాడుకుంటామనా? బెయిల్ కోసం మీరు ప్రయత్నం చేశారు. అది రాకపోయే సరికి సచ్చినట్లు ఆయన అరెస్ట్ అంటాడు, ఈయన లొంగుబాటు అంటాడు. ఇద్దరూ డ్రామాలు ఆడుతున్నారు. తోడు దొంగలు. సిగ్గు లేకుండా ఇంకా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలోని అమ్మాయిలు అంతా తిడుతున్నారు. ఈ ప్రభుత్వానికి సిగ్గు లేదని. ఒక అమ్మాయికి అన్యాయం జరిగితే ఇంత దారుణమా?" అంటూ నిప్పులు చెరిగారు కేటీఆర్.

# 'ప్రజా ప్రగతి ప్రణాళిక'తోనే జిల్లాల సమగ్ర అభివృద్ధి : కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా ప్రగతి ప్రణాళిక' ద్వారానే గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్టియు భవన్ లో నిర్వహించిన 'ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో కంటే భిన్నంగా క్షేత్రస్థాయిలో ప్రజల నిజమైన అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా నిధుల కేటాయింపులు జరపడమే ఈ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. ప్రతి గ్రామానికి ఒక స్పష్టమైన, ఆచరణాత్మకమైన ప్రణాళిక ఉండాలని, దీని కోసం మండల, గ్రామ స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిధుల వినియోగంలో, పనుల గుర్తింపులో పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేస్తూ, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. వీటితో పాటు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హరితహారం, పారిశుధ్య నిర్వహణ పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ప్రజా ప్రగతి ప్రణాళికలో ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు చురుగ్గా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తక్షణమే గ్రామ సభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు, సూచనలు స్వీకరించి సమగ్ర నివేదికలు రూపొందించాలని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసి, ఆదిలాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ప్రగతిపథంలో ముందుంచడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం మెగా జాబ్ మేళ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు, పదవతరగతిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, పుస్తకం, చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ గ్రామా పంచాయితీలకు ప్రశంస పత్రాలను అతిథులు అందజేశారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో మంద మకరంద్, అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మునిసిపల్ కమీషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'టిబి ముక్త్ భారత్ అభియాన్' దేశవ్యాప్త సమీక్షా సమావేశం



వీడియో కనిపిస్తూ పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ దేశాన్ని క్షయ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు బాగస్వాములవ్వాలని అదనపు కార్యదర్శి, మిషన్ డైరెక్టర్ ఆరాధన పట్నాయక్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ నుండి 'టిబి ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమ పురోగతి, యాప్ వినియోగంపై దేశవ్యాప్తంగా కలెక్టర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షాలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా కలెక్టరేట్ విసి హాల్ నుండి వైద్య శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కార్యదర్శి, మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ, దేశాన్ని క్షయ రహితంగా మార్చేందుకు తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై జిల్లా కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. టిబి ముక్త్ భారత్ 2.0' సాధించిన పురోగతిని వివరించారు. క్షయ వ్యాధికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడానికి, పర్యవేక్షించడానికి ప్రతి ఒక్కరూ ప్లే స్టోర్ నుండి 'ఽదీ వీబన్ దీష్ఘుతీష్ట్రూఎష్ట్రఱఝుఱ' యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా యాప్ గురించి ఆమె వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ : జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా





భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా మే 22 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమఅవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ రఘు



కోరుట్ల అమృత్ తెలంగాణ మే 22: పట్టణానికి చెందిన పసుల రాంప్రసాద్ కుమారుడు అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం బాధ్యత కుటుంబ సభ్యులను నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పరామర్శించారు. కోరుట్ల పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు అజార్ భాయ్, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, తిప్పిరి గంగాధర్,పసుల శివకుమార్, కోరుట్ల రాజ్ కుమార్, సోమిడి ప్రశాంత్ తదితరులున్నారు.

# జనగణన సర్వేను తప్పులు లేకుండా, గడువులోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జనగణన సర్వేను ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా, నిర్దేశించిన కాలపరిమితిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.

శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సెన్సెస్ ఛార్జ్ ఆఫీసర్లు, సూపర్వైజర్లకు, ఎన్యూమరేటర్స్ లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జనగణన ప్రక్రియపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ప్రణాళికలు, భవిష్యత్తు అభివృద్ధి పథకాల రూపకల్పనకు జనగణన గణాంకాలు ఎంతో కీలకమైనవని అన్నారు. అందువలన క్షేత్రస్థాయిలో సేకరించే ప్రతి వివరమూ అత్యంత ఖచ్చితత్వంతో కూడి ఉండాలని, ఎక్కడా చిన్న తప్పుకు కూడా తావుండకూడదని స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోని ప్రతి ఇల్లూ, ప్రతి వ్యక్తి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించిన నియమిత కాలంలోపే సర్వే ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని, సమయపాలన విషయంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. సెన్సెస్ ఛార్జ్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్యూమరేటర్లకు తగిన సలహాలు, సూచనలు అందిస్తూ సర్వే సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా లేదా గడువులోగా పూర్తి చేయకపోయినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది,అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఈ జనగణన సర్వేను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో డిఆర్వో ప్రవంతి,

పర్యవేక్షకులు నలంద ప్రియ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిండు ప్రాణాన్ని రక్త దానంతో ఆదుకున్న సర్పంచ్ అరుణ్ లాల్




రక్తదానం చేస్తున్న సర్పంచ్ అరుణ్ లాల్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 22 అమృత్ తెలంగాణ ఒకపక్క మండుతున్న ఎండలతో బయటికి వెళ్లడానికి భయపడుతున్న ఈరోజుల్లో బూరుగుపల్లి తాండా, సర్పంచ్ అరుణ్ లాల్ తన యొక్క మానవత్వాన్ని చాటుకొని శభాష్ అనిపించుకున్నాడు మండుటను లెక్కచేయకుండా నిర్మల్ ఆసుపత్రికి వెళ్లి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది మండుటెండల్లో రక్తదాతలు స్పందించకపోవడంతో ఆందోళన చెందామని కానీ సర్పంచ్ చేసిన సాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేని రోగి కుటుంబ సభ్యులు తెలిపారు

# ఎస్సీ సబ్సిడీ రుణాలు త్వరగా మంజూరు చేయాలి : గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర నాయకులను కలిసిన కాల్వ రఘు




హైదరాబాద్ గాంధీ భవన్ లో ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులను కలిసిన రఘు

నిర్మల్ జిల్లా మే 22 అమృత్ తెలంగాణ హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు, కవంపల్లి సత్యనారాయణ ను, అలాగే వైస్ చైర్మన్ సమత సుదర్శన్ ను కాంగ్రెస్ నర్సాపూర్ జి నాయకుడు కాల్వ రఘు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ సబ్సిడీ రుణాలను అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన మంజూరు చేయాలని నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్‌ను గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కాల్వ రఘు అభిప్రాయపడ్డారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎస్సీ యువతకు రాజకీయంగా మరింత అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని నాయకులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిపూర్ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల రూరల్ అమృత్ తెలంగాణ మే 22: జగిత్యాల రూలర్ అబ్సిపూర్ పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మన సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలు మనం కాపాడుకోవాలి అన్నారు,ఇతర మాతాలను గౌరవిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలు ఆచరించాలి.మన సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం అన్ని వర్గాల అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తా అన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి సర్పంచ్ జమున రాజేందర్,ఉప సర్పంచ్ గంగయ్య, పాక్స్ ఛైర్మెన్ సందీప్ రావు,మాజీ ఏఎంసి ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం సమ్మిండ్ల శ్రీనివాస్,నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, తిరుపతి, కృష్ణ ,మాజీ ఎంపిటిసి దామోదర్ రెడ్డి, అంజన్న, బోనగిరి నారాయణ, అంకం సతీష్, సునీల్, అంజి రెడ్డి ,వార్డు సభ్యులు ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా మే 22 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 'వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రగతి ప్రణాళిక దోహదం' : మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సర్టిఫికెట్ అందజేస్తున్న జిల్లా కలెక్టర్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా ప్రగతి ప్రణాళిక' ద్వారా గ్రామీణ ప్రాంతాలతో పాటు వ్యవసాయ రంగానికి కూడా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్శి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం ద్వారా రైతులకు మెరుగైన సదుపాయాలు అందించవచ్చన్నారు. ముఖ్యంగా గ్రామీణ రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వ్యవసాయ అనుబంధ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని అన్నారు.. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరంద్, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిపూర్ పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి





జగిత్యాల రూలర్ అమృత తెలంగాణ మే 22: జగిత్యాల రూలర్ మండలం హబ్సీపూర్ లో పెద్దమ్మతల్లి పట్నాలు బోనాల పండుగలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడిపత్రి జీవన్ రెడ్డి.ఆయన మాట్లాడుతూ కాయ కష్టానికి ప్రతీక ముదిరాజ్ సోదరులుపెద్దమ్మ తల్లి ఆశీర్వచనలతో వారు చేసే కష్టం ఆర్థికంగా వాళ్లకు చెందాలి కష్టాలు ఎదురుకాకుండా చూడాలి పెద్దమ్మ తల్లి దీవెనలు ఎప్పటికి ఉండాలి పెద్దమ్మ తల్లి బోనాలు అడబిడ్డలు చేపట్టడం పెద్దమ్మ తల్లి ఆశీర్వచనం యావత్ ముదిరాజ్ కులస్తులకు కాకుండా యావత్ సమాజానికి అందింపచేసే విధంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న వారు ముదిరాజ్ కులస్తులు వారి ప్రధాన వృత్తి చేపల వృత్తి గ్రామాలలో చెరువులు కుంటలపై ఆధిపత్యం మత్స్య పారిశ్రామిక సంఘాలకు ఉంటుంది పండ్లు పలాలు కాయగూరలు విక్రయిస్తూ ముదిరాజులు జీవనం గడుపుతారని అన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





జగిత్యాల పట్టణ 42వ వార్డు లో రోటరీ పార్క్ పక్కన 48 లక్షలతో నూతనంగా వేసిన బీటీ రోడ్డు ను ఈరోజు ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏ ఎం సి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, టీ పీ సి సి సెక్రటరీ బండ శంకర్,కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,గోలి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,సీనియర్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ , అడువల లక్ష్మణ్, మన్సూర్, డా నరహరి, డీ ఈ వరుణ్, ఆనంద్,వార్డు నాయకులు నకుమల్ల రాజు ,దాసరి ప్రవీణ్, లక్ష్మీ నారాయణ,పోతునుక మహేష్, వార్డు ప్రజలు,కౌన్సిలర్ లు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్య సూర్యుడు : భాగ్యరెడ్డి వర్మ



సింగిడి అమృత్ సీనియర్ జర్నలిస్టు
అమృత్ తెలుగు దినపత్రిక ఎడిటర్స్

అమృత్ తెలంగాణ ఉమ్మడి ఆదిలాబాద్ న్యూస్ భాగ్యరెడ్డి వర్మ 1888 మే 22న హైదరాబాద్ నగరంలో అత్యంత పేద దళిత కుటుంబంలో "మాదరి భాగ్యయ్య"తర్వాత "భాగ్యరెడ్డి వర్మ"గా ప్రసిద్ధి చెందారు.ఆయన కుటుంబం మాదరి (చర్మకార) వృత్తికి చెందినది. చిన్ననాటి నుంచే కులవివక్ష, అంటరానితనం, సామాజిక అవమానాలను ప్రత్యక్షంగా అనుభవించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో సాధారణ విద్య కూడా కష్టసాధ్యమైంది. అయినప్పటికీ స్వయంకృషితో తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించి సామాజిక చైతన్యవంతుడిగా ఎదిగారు. యువకుడిగా ఉన్నప్పుడే దళితుల దుస్థితి, మహిళలపై జరుగుతున్న దోపిడీ, భూస్వామ్య అణచివేత ఆయనను తీవ్రంగా కలచివేశాయి. ఈ అనుభవాలే ఆయనను సాధారణ వ్యక్తి నుండి ఉద్యమకారుడిగా మార్చాయి. 1906లో "జగన్మిత్ర మండలి" స్థాపనతో ఆయన ప్రజా జీవితానికి పునాది పడింది. తర్వాత "ఆది హిందూ" ఉద్యమం, విద్యా ప్రచారం, దేవదాసి వ్యవస్థ వ్యతిరేక పోరాటం, దళిత ఆత్మగౌరవ ఉద్యమాల ద్వారా హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ నాయకుడిగా ఎదిగారు. తన వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా సామాజిక సేవకు అంకితం చేసిన భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 8న మరణించారు. అయితే ఆయన ప్రారంభించిన ఆత్మగౌరవ ఉద్యమం తర్వాతి తరాల దళిత-బహుజన చైతన్యానికి బలమైన పునాదిగా నిలిచింది.

"పంచములు" కాదు -- "ఆది హిందువులు"

భాగ్యరెడ్డి వర్మ పోరాటంలో అత్యంత విప్లవాత్మకమైన అంశం "ఆది హిందూ" భావజాలం. ఆనాటి బ్రాహ్మణిక వర్ణవ్యవస్థ దళితులను "పంచములు"గా, అంటే వర్ణవ్యవస్థకు వెలుపల ఉన్న హీనజాతిగా చిత్రీకరించింది. ఈ అవమానకర గుర్తింపును వర్మ సవాలు చేశారు. దళితులు ఈ దేశపు మూలవాసులని, ఆర్యుల రాకకు ముందే భారతదేశంలో నివసించిన ప్రజలని ఆయన వాదించారు. అందుకే వారిని "ఆది హిందువులు"గా పిలవాలని ప్రతిపాదించారు. ఇది కేవలం పేరు మార్పు కాదు; భారతీయ చరిత్రను బ్రాహ్మణిక దృష్టికోణం నుండి తిరిగి చదివే ప్రయత్నం. 1917లో విజయవాడలో జరిగిన "ప్రథమ ఆంధ్ర పంచమ మహాసభ"ను "ఆది ఆంధ్ర మహాసభ"గా మార్చించడం చారిత్రక సంఘటన.

ఇది దళిత సమాజం తమపై రుద్దిన అవమానకర గుర్తింపును తిరస్కరించిన రాజకీయ ప్రకటన. తర్వాత 1931 జనాభా గణనలో దళితులను "ఆది హిందువులు"గా నమోదు చేయాలని పట్టుబట్టి నిజాం ప్రభుత్వాన్ని ఒప్పించడం ఆయన అసాధారణ విజయంగా నిలిచింది. ఒక సామాజిక ఉద్యమం అధికారిక పరిపాలనా భాషను మార్చగలదని ఆయన నిరూపించారు.

ఆత్మగౌరవ రాజకీయాల తొలి రూపకర్త

భాగ్యరెడ్డి వర్మ భావజాలంలో తర్వాతి కాలంలో B. R. Ambedkar అభివృద్ధి చేసిన దళిత ఆత్మగౌరవ రాజకీయాల మూలాలు కనిపిస్తాయి. "మేము హీనజాతి కాదు", "మాకు స్వంత చరిత్ర ఉంది", "మేమే ఈ దేశపు మూలవాసులు" అనే భావనలన్నీ తర్వాతి బహుజన రాజకీయాలకు బలమైన పునాదులయ్యాయి. ఈ భావజాలం మహాత్మా పూలే ప్రతిపాదించిన శూద్ర ఆతిశూద్ర రాజకీయాలకు, పెరియార్ బ్రాహ్మణ్య వ్యతిరేక ఉద్యమాలకు కూడా దగ్గరగా ఉంటుంది.

అంటే భాగ్యరెడ్డి వర్మ ఉద్యమాన్ని కేవలం హైదరాబాద్ రాష్ట్ర పరిధిలోనే చూడలేం. అది భారతదేశ దళిత-బహుజన విముక్తి చరిత్రలో కీలక అధ్యాయం.

దేవదాసి వ్యవస్థపై యుద్ధం

భాగ్యరెడ్డి వర్మ పోరాటంలో మరో గొప్ప అధ్యాయం దేవదాసి, జోగిని వ్యవస్థలపై ఆయన సాగించిన ఉద్యమం. మతం పేరుతో దళిత మహిళలను దేవాలయాలకు అంకితం చేసి, వాస్తవానికి అగ్రవర్ణ భూస్వాముల లైంగిక దోపిడీకి గురిచేసే అమానుష వ్యవస్థను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. 1906లో "జగన్మిత్ర మండలి"ని స్థాపించి గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. హరికథలు, నాటకాలు, పాటలను ఆయుధాలుగా ఉపయోగించి సామాజిక సంస్కరణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. "దేవుడికి వదిలేయడం కాదు, జీవితాన్ని నాశనం చేయడమే" అని ప్రజలను హెచ్చరించారు. ఇది కేవలం ఒక సామాజిక సంస్కరణ కాదు. కులవ్యవస్థ, పితృస్వామ్యం, భూస్వామ్య ఆధిపత్యం కలిసిన దోపిడీ నిర్మాణంపై పోరాటం. మహిళా విముక్తిని దళిత విముక్తితో అనుసంధానించి చూసిన తొలి ఉద్యమకారుల్లో భాగ్యరెడ్డి వర్మ ఒకరు.

విద్యను విముక్తి ఆయుధంగా మలిచిన నాయకుడు

"జ్ఞానం లేని జాతి బానిసగానే మిగిలిపోతుంది" అనే నమ్మకంతో భాగ్యరెడ్డి వర్మ విద్యా ఉద్యమాన్ని నిర్మించారు. ఆనాడు దళిత పిల్లలు చదువుకుంటే తమకు వెట్టిచాకిరి చేయడానికి మనుషులు దొరకరనే భయంతో భూస్వాములు వారిని పాఠశాలల్లోకి రానివ్వలేదు.

అలాంటి పరిస్థితుల్లో ఆయన స్వయంగా పాఠశాలలు స్థాపించడం గొప్ప చారిత్రక చర్య. 1910 నుండి ప్రారంభమైన ఈ ప్రయాణం తర్వాత నిజాం రాష్ట్రంలో 26 హరిజన పాఠశాలల ఏర్పాటుకు దారితీసింది. ఈ పాఠశాలల్లో కేవలం అక్షర జ్ఞానం మాత్రమే కాదు; ఆత్మగౌరవం, క్రమశిక్షణ, సామాజిక చైతన్యం నేర్పించబడేవి. తర్వాత తెలంగాణలో ఏర్పడిన దళిత విద్యావంతుల వర్గానికి, సామాజిక ఉద్యమ నాయకత్వానికి ఈ విద్యా ఉద్యమమే పునాది అయింది.

నిజాం రాజ్యం -- భూస్వామ్య నిరంకుశత్వం

నిజాం పాలనలో కొంత ఆధునిక పరిపాలనా వ్యవస్థ ఉన్నప్పటికీ, గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య నిరంకుశత్వం అమానుష స్థాయిలో కొనసాగింది. దేశ్‌ముఖ్‌లు, దొరలు ప్రజలపై సామాజిక అవమానాలను రుద్దేవారు.

గడీల ముందు చెప్పులు వేసుకోరాదు, తలపాగా కట్టరాదు వంటి అవమానకర ఆంక్షలు అమల్లో ఉండేవి. ఈ పరిస్థితుల్లో భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన "ఆది హిందూ సభలు", "మన్య సంఘం" వంటి సంస్థలు దళితుల ఆత్మగౌరవ ఉద్యమ కేంద్రాలుగా మారాయి. ఆయన "భాగ్యనగర్" పత్రిక ద్వారా భూస్వామ్య అరాచకాలను బహిర్గతం చేశారు.

అంబేద్కర్ ఉద్యమానికి మద్దతు

భాగ్యరెడ్డి వర్మ ఉద్యమం హైదరాబాద్ పరిమితుల్లోనే నిలిచిపోలేదు. బి ఆర్ అంబేద్కర్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో దళితుల హక్కుల కోసం పోరాడుతున్న సమయంలో ఆయన బహిరంగ మద్దతు ప్రకటించారు. టెలిగ్రామ్‌లు పంపడం, సభలు నిర్వహించడం ద్వారా సంఘీభావం తెలిపారు. దీనివల్ల హైదరాబాద్ దళిత ఉద్యమం,

ఆల్ ఇండియా దళిత రాజకీయాల మధ్య బలమైన అనుబంధం ఏర్పడింది. అంబేద్కర్ రాజకీయాలకు ముందుగానే దక్షిణ భారతదేశంలో ఆత్మగౌరవ ఉద్యమ బీజాలు నాటిన నాయకుడు భాగ్యరెడ్డి వర్మ. భారతదేశ సామాజిక చరిత్రలో అణగారిన వర్గాల విముక్తి పోరాటాన్ని పరిశీలించినప్పుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బిఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల సరసన నిలిచే తెలంగాణ నేత భాగ్యరెడ్డి వర్మ. ఆయన కేవలం ఒక సంఘ సంస్కర్త మాత్రమే కాదు; అణచివేతకు గురైన ప్రజల్లో ఆత్మగౌరవాన్ని, రాజకీయ చైతన్యాన్ని రగిలించిన ఉద్యమకారుడు. శతాబ్దం క్రితమే కులవ్యవస్థ, అంటరానితనం, మహిళలపై దోపిడీ, భూస్వామ్య నిరంకుశత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేసిన తొలి దళిత-బహుజన నాయకుల్లో ఆయన ఒకరు. నిజాం సంస్థాన కాలంలో దళితులు అమానుష అవమానాలకు, వెట్టిచాకిరికి, సామాజిక బహిష్కరణకు గురవుతున్న పరిస్థితుల్లో ఆయన తన జీవితాన్ని ప్రజా చైతన్యానికి అంకితం చేశారు.

ముగింపు

తెలంగాణలో తర్వాతి కాలంలో జరిగిన రైతాంగ, దళిత, ప్రజాస్వామ్య ఉద్యమాల వెనుక భాగ్యరెడ్డి వర్మ వేసిన చైతన్యపు విత్తనాలు స్పష్టంగా కనిపిస్తాయి. అణచివేతను అంగీకరించకూడదని, విద్య విముక్తి సాధనమని ఆత్మగౌరవం లేకుండా స్వేచ్ఛ అసంభవమని, సామాజిక విముక్తి లేకుండా రాజకీయ స్వేచ్ఛ అసంపూర్ణమని శతాబ్దం క్రితమే అణచివేతకు వ్యతిరేకంగా స్వరమెత్తిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మకు జోహార్లు.

# చికెన్ సెంటర్ ను తరలించండి : దుర్వాసనకు ఇండ్లలో ఉండలేక పోతున్నాం





కోరుట్ల అమృత్ తెలంగాణ మే 22: పట్టణంలోని వినోబా రోడ్‌లో ఉన్న సారథి చికెన్ సెంటర్ నుంచి వస్తున్న తీవ్ర దుర్వాసనతో తాము నరకయాతన అనుభవిస్తున్నామని స్థానికులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. జక్కుల గోపాల్‌తో పాటు పరిసర ప్రాంత మహిళలు మాట్లాడుతూ, చికెన్ సెంటర్ నుంచి వెలువడుతున్న మాంసపు వ్యర్థాల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.ఇదే రోడ్డులో మరికొన్ని చికెన్ సెంటర్లు ఉన్నప్పటికీ, వాటివల్ల ఏలాంటి సమస్యలు లేవని, అయితే ఈ సెంటర్‌లో మాత్రం గతంతో పోలిస్తే ప్రస్తుతం వందల సంఖ్యలో కోళ్లను కోస్తుండటంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని పేర్కొన్నారు. గతంలో ఇరవై నుంచి ముప్పై కోళ్ల వరకు మాత్రమే కోసేవారని, ఇప్పుడు వందల సంఖ్యలో కోళ్లను కోయడం వల్ల భారీగా వ్యర్థాలు పేరుకుపోతూ భరించలేని దుర్వాసన వస్తోందన్నారు.దీంతో ఈగలు, పందికొక్కులు, వీధి కుక్కలు ఎక్కువై చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఎన్నిసార్లు చెప్పినా నిర్వాహకులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికే మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినా స్పందన రాలేదని తెలిపారు.అదేవిధంగా చికెన్ సెంటర్‌కు వచ్చేవాహనాలను ఇళ్ల ముందు నిలిపివేయడం వల్ల పండుగల సమయంలో ముగ్గులు వేసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోతోందన్నారు. మున్సిపల్ చెత్త సేకరణ సమయంలో చికెన్ వ్యర్థాలను తరలించే వేళ వచ్చే దుర్గంధాన్ని భరించడం చాలా కష్టంగా మారిందని చెప్పారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికులు కోరుతున్నారు.

# వ్యవసాయ అధికారిణిని కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు

## నేరడిగొండ పోలీస్ స్టేషన్లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

## విలేఖరి పేరుతో బెదిరింపులకు పాల్పడ్డ నిందితుడు : ఇచ్చోడా రూరల్ సిఐ సిహెచ్ రమేష్




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్

నిందితుని వివరాలు:
గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,
తండ్రి : రాజారం,
నివాసం : కుమారి గ్రామం, నేరడిగొండ మండలం.


వివరాలలో

నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడా రూరల్ సిఐ సిహెచ్ రమేష్ తెలిపారు. వివరాలలోకి వెళితే, వెంకటాపూర్ గ్రామానికి చెందిన సాయి కీర్తన (28), (ఎస్టీ) కులానికి చెందిన ఆమె ప్రస్తుతం నేరడిగొండ మండలంలోని కుమారి క్లస్టర్‌లో వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) గా విధులు నిర్వహిస్తున్నారు. యాసంగి సీజన్ పంట నమోదు ప్రక్రియలో భాగంగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల క్రాప్ బుకింగ్ పనులను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సమయంలో కుమారి గ్రామానికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వార్తాపత్రిక విలేకరిని అంటూ, గతంలో పూర్తయిన తన వివరాలను తిరిగి నమోదు చేసుకోవాలి అంటూ, తరచూ ఫోన్ చేసి తన భూమి నమోదు విషయమై ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు. అలాగే తన పని చేయనివ్వనని, తన గ్రామంలో తక్కువ కులాల వారు పనిచేయకుండా చూస్తానని కులం పేరుతో అవమానిస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 130/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇచ్చోడ సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న 8 మందిపై కేసు నమోదు : ముగ్గురు నిందితులు రిమాండ్

## బొలెరో వాహనం, 3 సెల్ ఫోన్లు, రూ.2,000 నగదు స్వాధీనం

## సిరికొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్






అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్

వివరాలలో

గురువారం చిన్న గోధుమల గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమ గ్రామానికి చెందిన పెందూర్ కృష్ణ ఎడ్లను గుండాల గ్రామానికి చెందిన షేక్ జలాల్ దొంగలించి, సాలేవాడ గ్రామానికి చెందిన రాబిన్ సింగ్ బొలెరో వాహనంలో తరలిస్తున్నాడని అనుమానించి, షేక్ జలాల్ మరియు రాబిన్ సింగ్‌లను పట్టుకొని చిన్న గోధుమల గ్రామానికి తీసుకువచ్చి తాళ్లతో కట్టివేసి కట్టెలతో కొట్టడం జరిగింది. అలాగే ఎడ్ల దొంగతనం చేశారని పంచాయితీ పెట్టి లక్ష రూపాయలు జరిమానా కట్టాలని, లేనిపక్షంలో చంపేస్తామని బెదిరించి, షేక్ జలాల్ వద్ద నుండి బలవంతంగా రూ.5,000 నగదు తీసుకోవడంతో పాటు రాబిన్ సింగ్ వద్ద నుండి బొలెరో వాహనాన్ని లాక్కున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై షేక్ జలాల్ కుమారుడు షేక్ అమీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ కేసులో 8 మంది నిందితుల పేర్లు.

A1) సిదాం ఈశ్వర్ S/o జ్యోతిరామ్,
A2) పెందూర్ కృష్ణ S/o భీర్సావ్,
A3) కోట్లాక్ సూర్యభాన్ S/o సుంగు,
A4) సిదాం బాలాజీ,
A5) సిదాం రాంపాల్ S/o భీము,
A6) కిషన్ పటేల్,
A7) పెందూర్ గుణవంత్ రావు,
A8) నందు


మొత్తం 8 మంది నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఈరోజు తేదీ 22/05/2026 న A1 సిదాం ఈశ్వర్, A2 పెందూర్ కృష్ణ, A3 కోట్లాక్ సూర్యభాన్‌లను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఇచ్చోడా రూరల్ సీఐ సిహెచ్ రమేష్ వెల్లడించారు. నిందితుల వద్ద నుండి ఒక బొలెరో వాహనం, 3 సెల్ ఫోన్లు, రూ.2,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్ మాట్లాడుతూ, "చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమే. ఎలాంటి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదు. ఎవరైనా నేరానికి పాల్పడినట్లు అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. వ్యక్తులను కట్టివేయడం, దాడి చేయడం, బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతోంది



నాని గ్యాంగ్ లీడర్ సినిమా తో పాటు శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించిన ముద్దుగుమ్మ ప్రియాంక అరుల్ మోహన్. రెండు సినిమాల్లో కూడా చాలా పద్దతైన పక్కింటి అమ్మాయి పాత్రలో కనిపించి మెప్పించిన ఈ అమ్మడు తమిళంలో వరుసగా ఆఫర్లు దక్కించుకుంటుంది. శివ కార్తికేయన్ తో డాక్టర్ మరియు డాన్ సినిమాల్లో నటించి సక్సెస్ లు దక్కించుకుంది. సినిమాల ఎంపిక విషయంలో ఈ అమ్మడు ఆచితూచి వ్యవహరిస్తుంది. హీరోయిన్ గా ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు తక్కువే అయినా కూడా వచ్చిన గుర్తింపు మాత్రం ఎక్కువే. ఈమె స్కిన్ షో విషయంలో కూడా పెద్దగా ఆసక్తి చూపించిన దాఖలాలు ఇప్పటి వరకు లేదు. కాని తాజా పరిణామాలు చూస్తుంటే ఈ గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతున్నట్లు గా అనిపిస్తుంది. ఆమద్య నడుము అందాన్ని ఎక్స్ పోజ్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. హీరోయిన్ గా ఈ అమ్మడు గ్లామర్ పాత్రలు చేసేందుకు సిద్ధం అన్నట్టుగా ఆ ఫోటోలతో చెప్పకనే చెప్పింది. హీరోయిన్ గా ఇక ముందు చేయబోతున్న సినిమాల్లో ఒక మోస్తరు వరుకు అందాల ఆరబోత కు ఎలాంటి ఇబ్బంది లేదు అన్నట్లుగా మరోసారి ఈ అమ్మడు తాజా ఫోటో షూట్ తో తేల్చి చెప్పింది. ప్రియాంక తాజాగా షేర్ చేసిన ఫోటోల్లో షర్ట్ బటన్స్ పూర్తిగా తీసేసి నడుము అందాన్ని చూపిస్తూ మతులు పోగొడుతోంది. సాదారణంగా ముద్దుగుమ్మలు స్కిన్ షో చేయకుండా అప్పుడప్పుడు ఇలా నడుము కనిపించి కనిపించకుండా ఎక్స్ పోజ్ చేసినా కూడా హాట్ టాపిక్ అవుతుంది. ఇప్పుడ ప్రియాంక మోహన్ విషయంలో అదే జరుగుతుంది. ఈమె చిన్న ఎక్స్ పోజింగ్ కే అందాల డోస్ పెంచుతున్న ప్రియాంక అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. కొందరు మాత్రం ప్రియాంక హాట్ గా కంటే కూడా క్యూట్ గానే ఎక్కువ అందంగా ఉంటుంది. అందుకే ముందు ముందు ఈ అమ్మడు హాట్ అందాలను షేర్ చేయవద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. మరి ఈ అమ్మడి ముందు ముందు అడుగులు ఎలా ఉంటాయో చూడాలి.

# కృతికి ఆరంభమే పాన్ ఇండియా ఆఫర్



కెరీర్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే అసాధారణ స్టార్ డమ్ ని అందుకున్న తారలు కొందరున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ బ్యూటీ రష్మిక మందన ఈ కేటగిరీకి చెందుతుంది. ఆ తర్వాత మరో పేరు తెలుగు సినీసర్కిల్స్ లో ప్రముఖంగా వినిపిస్తోంది. ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి మోస్ట్ లక్కీయెస్ట్ గాళ్! అంటూ ప్రశంసలు అందుకుంటోంది. ఈ బ్యూటీ ఉప్పెన తర్వాత వరుసగా పలు క్రేజీ చిత్రాలకు సంతకాలు చేసింది. ఇందులో వారియర్ లాంటి పాన్ ఇండియా సినిమా తనకే దక్కడం లక్కీ అని చెప్పాలి. ఇటీవల విడుదలైన ట్రైలర్ లో కృతి లుక్ ఎంతో క్యూట్ గా ఆకట్టుకుంది. నిజానికి కొందరికి టైమ్ అలా కలిసొచ్చేస్తుంది. కెరీర్ ఆరంభమే లింగుస్వామి లాంటి ప్రతిభావంతుడి నిర్ధేశనంలో కృతి పాన్ ఇండియా నాయికగా పరిచయమైపోతోంది. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని సరసన కృతి శెట్టి కనిపించనుంది. లింగుసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రం గురువారం విడుదల కానుంది. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. యుఏ సర్టిఫికేట్ ను పొందినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా 155 నిమిషాల నిడివితో ఉంటుందని.. ఇది మంచి రన్ టైమ్ అని కూడా చిత్రబృందం ధృవీకరించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నిర్మించిన ఈ ద్విభాషా చిత్రంలో ఆది పినిశెట్టి- అక్షర గౌడ- నదియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సౌండ్ ట్రాక్ లు అందించారు.

# ఆ మూడు రోజులు మధురమైనవి అంటున్న మిల్కీ బ్యూటీ!



పాల నురగ చాయతో మెరిసిపోయే మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా రంగంలోకి ప్రవేశించి దాదాపు 15 ఏళ్లు దాటిపోయింది. మంచు మోహన్ బాబు కుమారుడు మంచు మనోజ్ హీరోగా శ్రీ చిత్రంలో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల భామ ఆ తర్వాత టాలీవుడ్ లో స్టార్ హీరోలందరితో నటించింది. ఇక మెగా హీరోలందరితో నటించిన రికార్డు తమన్నా పేరు మీదే ఉంది. మెగాస్టార్ చిరంజీవి (సైరా) పవన్ కల్యాణ్ (కెమెరామెన్ గంగతో రాంబాబు) వరుణ్ తేజ్ (ఎఫ్ 3) రామ్ చరణ్ (రచ్చ) అల్లు అర్జున్ (బద్రీనాధ్) ఇలా మెగా హీరోలతో ఆడిపాడింది.. ఈ భామ. వీరు మాత్రమే కాకుండా టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ తమన్నా నటించింది. కాగా తమన్నా ఓవైపు సినిమాలు వెబ్ సిరీసుల్లో మరోవైపు ఐటెమ్ సాంగులకు కూడా ఓకే అంటోంది. దాదాపు ఆమె కెరీర్ ఎండింగ్ కు చేరుకుంది. ఈ నేపథ్యంలో దీపముండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే రీతిలో వచ్చిన ప్రతి ఆఫర్ కు సై అంటోంది. అలాగే మరోవైపు ఈ భామకు ఆధ్యాత్మిక చింతన కూడా ఎక్కువే. ఇటీవల కాలంలో గుళ్లూ గోపురాలు శక్తి పీఠాలు అంటూ సందర్శనలు చేస్తోంది. తన తోటి హీరోయిన్లు.. సమంత నయనతారలు ఈ దేవాలయాల సందర్శనలో మిల్కీ బ్యూటీకి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతవరకు పెళ్లి ఊసెత్తని తమన్నాషూటింగ్ విరామ సమయంలో ఆలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుంటోంది. అంతేకాదు ఇటీవల హిమాలయ ప్రాంతాలను కూడా చుట్టివచ్చింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సౌందర్యలో ఎన్నటికీ తరగని నిధులు అవే



రాంచీ డైరీస్- రక్తాంచల్ వెబ్ సిరీస్ లతో పాపులరైన బ్యూటీ సౌందర్య శర్మ. దిల్లీ టు గల్లీ ఈ భామకు భారీ ఫాలోయింగ్ పెరిగింది అంటే ఆ రెండు సిరీస్ లు కారణం. నటిగా మరో లెవల్ చూపించిన ఈ బ్యూటీ నిజానికి యాక్టర్ కాబోయి డాక్టర్ అయిన తన మామ్ ఇచ్చిన స్ఫూర్తితో సినీరంగంలో అడుగుపెట్టింది. ఇక ఇటీవలి కాలంలో బాలీవుడ్ లో బిగ్ రేంజ్ చూపించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. పంతం పట్టుదలతో ఎంత దూరం అయినా వెళ్లేందుకు సౌందర్య శర్మ వెనకాడదు. పోటీ ప్రపంచంలో తనని తాను ఆవిష్కరించుకునేందుకు వైవిధ్యమైన ప్లాన్ తో దూసుకెళుతోంది. అనుపమ్ ఖేర్ నిర్మించిన రాంచీ డైరీస్ తో తెరకు పరిచయమైన సౌందర్య శర్మ నటిగా తన పాత్రను పోషించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత రక్తాంచల్ రెండు భాగాల్లో నటించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com